01ATP19_01ATP19.qxd 19-08-2023 PM 11:16 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 20 ఆగస్టు 2023 పేజీలు : 04


# బాలయ్య ఇలాఖాలో వైసిపి జయభేరి

**❖ టిడిపి, వైసిపి అసమ్మతీయులకు ఝలక్ ❖ దీపికావేణు పోల్ మేనేజ్‌మెంట్ సక్సెస్**



డిక్లరేషన్ ఫారం అందుకుంటుకున్న ఉపేంద్రరెడ్డి



కౌంటింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

**హిందూపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త**

నందమూరి బాలకృష్ణ ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహిస్తున్న హిందూపురం నియోజకవర్గంలోని చలివెందుల సర్పంచు స్థానానికి శనివారం జరిగిన ఉప ఎన్నికల్లో వైసిపి మద్దతుదారుడు జయభేరి మ్రోగించారు. వైసిపి ఇన్‌చార్జ్ దీపికావేణు పోల్ మేనేజ్‌మెంట్ సక్సెస్ కావడంతో అటు తెలుగుదేశంపార్టీకి, ఇటు వైసిపిలోని అసమ్మతీయులకు ఝలక్ తగిలింది. ఈ ఎన్నికల్లో వైసిపి మద్దతుదారునిగా ఉపేంద్రరెడ్డి టిడిపి మద్దతుదారుడు రవీంద్రారెడ్డిపై 337 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గతంలో వైసిపి సర్పంచు సౌభాగ్యమ్మ మృతితో ఉప ఎన్నికలు రాగా ఆమె కుమారుడు ఉపేంద్రరెడ్డి పోటీ చేశారు. టిడిపికి గట్టి పట్టు వున్న చలివెందులలో తమ గెలుపు ఖాయమని టిడిపి నాయకులు ఎంతో ఆశలు పెట్టుకున్నారు. అందుకు అనుగుణంగా రవీంద్రారెడ్డికి అన్ని రకాలుగా ఎమ్మెల్యే బాలయ్య సహకరించినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలు దగ్గరలో వుండడంతో కీలకమైన ఈ ఎన్నికల్లో గెలిచి టిడిపి సత్తా చూపి మానసికంగా వైసిపిని దెబ్బ కొట్టాలని బాలయ్య పన్నిన వ్యూహం బెడిసికొట్టింది. అయితే ఈ ఎన్నికల్లో ఓడిపోతే తమ సొంత పార్టీలో అసమ్మతినాయకులు పండుగ చేసుకుంటారని వారి నుండి కొత్త ఇబ్బందులు వస్తాయని ఊహించిన వైసిపి ఇన్‌చార్జ్ దీపికావేణు ఈ ఎన్నికలు ఛాలెంజ్‌గా తీసుకున్నారు. దీపిక భర్త వేణురెడ్డి, చల్లాపల్లి బాబురెడ్డి, కొల్లకుంట ఆనంద్‌రెడ్డి, తదితరుల బృందం ప్రత్యర్థుల ఎత్తులను



వైసిపి నాయకులు వేణురెడ్డి, తదితరులు

చిత్తు చేసి విజయం సాధించారు. అన్ని రౌండ్లలోను వైసిపి ఆధిక్యత కనబరిచింది. చలివెందుల పోలింగ్ ఉదయం 7 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగింది. 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమై 5 గంటలకు ముగిసింది. మొత్తం 4 పోలింగ్‌స్టేషన్లలో 2514 ఓటర్లు వుండగా 2077 ఓట్లు (82.61 శాతం) పోలయ్యాయి. వైసిపి మద్దతుదారునికి మొదటి రౌండ్‌లో 228, రెండవ రౌండ్‌లో 25, మూడవ రౌండ్‌లో 24 ఓట్ల ఆధికత్యత రాగా మొత్తం మెజార్టీ 337 వచ్చింది. ఇదిలా వుండగా వైసిపికి చెందిన నాయకులు ఓటర్లకు డబ్బు పంచుతున్నారన్న ఆరోపణలు రావడంతో టిడిపి నాయకులు అడ్డుకోగా తోపులాట జరిగింది. అంతకుముందు రాచపల్లిలో మహిళా వాలంటీర్ వైసిపికి ఓటు వేయాలని ప్రచారం చేసిందని ఆరోపణలు వచ్చాయి. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్‌పి కన జ్షన్ నేతృత్వంలో సిఐలు ఈరన్న, శ్రీనివాసులు, వేణుగోపాల్, ఎస్‌ఐలు భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమా..

**- మీ సొంత పిల్లలను ఇలానే చూసుకుంటారా.. - విధులలో అంతులేని నిర్లక్ష్యం**

**- మీ మనస్సులో పిల్లలు పశువుల్లా కనబడుతున్నారా..**

**- కదిరి ఎంఈఓపై విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఆగ్రహం**



ఎంఈఓ చెన్నకృష్ణపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్

**కదిరి టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త**

విద్యాభివృద్ధి కొరకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో కృషి చేస్తుంటే కొందరు క్షేత్రస్థాయిలో విధి నిర్వహణలో అంతులేని నిర్లక్ష్యం వహిస్తున్నారని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన కదిరి మున్సిపాలిటీలోని వీవర్స్ కాలనీలో మున్సిపల్ హై స్కూల్, కుటాగుల మున్సిపల్ హై స్కూళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి కదిరి ఎంఈఓ చెన్నకృష్ణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని స్కూలులో నెలకొన్న సమస్యలు పరిష్కరించకపోగా ఆవరణం అపరిశుభ్రతగా ఉండటంతో ఎంఈఓపై ప్రశ్నల వర్షం కురిపించారు. మీ సొంత పిల్లలను అయితే ఇంత నిర్లక్ష్యంగా వహిస్తారా అని ప్రశ్నించారు. విధుల పట్ల బాధ్యతా రహితంగా వ్యవహింరడం తగదన్నారు. విద్యార్థుల జీవితాలలో చెలగాటం ఆడటం సబబు కాదని మీ మనస్సులో పిల్లలు పశువుల్లా కనబడుతున్నారా అని సూటిగా ప్రష్నిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కనికరం లేకుండా వ్యవహరించడం తగదన్నారు. బాధ్యతగా విధులు నిర్వర్తిస్తే తమ వద్ద ఎవరు కూడా కంప్లైంట్ చేయరని, డౌన్‌డౌన్‌అనరని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. అనంతరం వి ద్యార్థుతో మాట్లాడి విద్యాబోధన యూనిఫాం, పాఠ్యపుస్తకాలు అందాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి మ ఆట్లాడుతూ.. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈయన వెంట విద్యాశాఖ అధికారులు తదితరులు ఉన్నారు.






# మ్రోగింది కళ్యాణ వీణ..!

**-పెన్నహోబిళ క్షేత్రంలో ఉచిత సామూహిక వివాహాల సందడి -పైలా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కటైన 42 జంటలు**

**-పెళ్లిళ్లు జరిపిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య -అల్ట్రాటెక్ కంపెనీ సౌజన్యంతో జంటలకు కుట్టుమిషన్ల పంపిణీ**

**-హాజరైన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు తదితరులు**



నూతన జంటలకు తాళిబొట్లను అందిస్తున్న పైలా సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పైలా నరసింహయ్య దంపతులు, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



లక్ష్మినరసింహుని సాక్షిగా ఒక్కటైన జంటలతో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు

**ఉరవకొండ, ఆగస్టు 19 ప్రభాతవార్త**

జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి సన్నిధిలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం శ్రావణ తదియ శనివారం ఉచిత సామూహిక వివాహాల సందడి నెలకొంది. పైలా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, రమాదేవి దంపతులు నిర్వహించిన ఉచిత సామూహిక వివాహాల్లో వివిధ ప్రాంతాలకు చెందిన 42 జంటలు వేదమంత్రాల సాక్షిగా ఒక్కటయ్యాయి. ప్రధాన ఆలయంవద్ద జరిగిన వివాహ వేడుకలో నిర్వహకులైన పైలా నరసింహయ్య దంపతులు ఫౌండేషన తరపున స్థానిక మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి చేతుల మీదుగా బంగారు తాళిబొట్లు మెట్టెలు, పెళ్లి బట్టలు వధూవరులకు అందించగా వేద పండితుల మంత్రోశ్చరణలు, మంగళ వాయిద్యాల నడుమ

మిగతా 3లో..

# ఇంటింటి సర్వే పక్కాగా చేపట్టాలి

**- గడువులోగా ఇంటింటి సర్వే పూర్తి చేయాలి**



ఓటర్ సర్వేను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 19 ప్రభాతవార్త**

స్పెషల్ సమ్మర్ రివిజన్-2024లో భాగంగా ఇంటింటి సర్వేను పక్కాగా చేపట్టి గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని ఆదిమూర్తినగర్‌లో వున్న పోలింగ్ స్టేషన్ 127, అరవిందనగర్‌లోని పిఎస్ నెంబర్ 133, రూరల్ పరిధిలోని పాపంపేట పోలింగ్‌స్టేషన్ 77, 78 పరిధిలో స్పెషల్ సమ్మర్ రివిజన్-2014లో భాగంగా ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బిఎల్‌ఓలు ఇంటింటికి వస్తున్నారా, ఓటర్ల జాబితాలో పేర్లు వున్నాయా లేదా, మీ ఓటు ఎక్కడ వుంది, పోలింగ్ స్టేషన్ ఎంత దూరంలో వుంది. తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఓటర్ల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వేని జాగ్రత్తగా చేపట్టాలని, గడువు సమీపిసో ందని, అప్రమత్తంగా వుంటూ గడువులోగా సర్వేను ఖచ్చితంగా పూర్తి చేయాలన్నారు. డోర్ నెంబర్‌ల సమస్యలు వున్న వాటికి నోషనల్ నెంబర్లు ఇచ్చేటప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. డోర్ నెంబర్లు లేని వాటిని నెంబర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఇంటింటి సర్వేలో ఎట్టి పరిస్థితుల్లో వాలంటీర్లు పాల్గొనకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, నగరపాలకసంఘం కమీషనర్ భాగ్యలక్ష్మి, అదనపు కమీషనర్ రమణారెడ్డి, ఇఆర్‌ఓ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, ఎన్నికల డిప్యూటి తహశీల్దార్ దివాకర్‌బాబు, బిఎల్‌ఓలు సౌభాగ్యలక్ష్మి, గీత, సుభాషిని, దివ్యవాణి, బిఎల్‌ఓలు, తదితరులు పాల్గొన్నారు.

**ఈ నెల 21లోపు వందశాతం**

# ఓటర్ల స్వచ్ఛీకరణ పూర్తి చేయాలి

**- అసైన్డ్‌భూముల యాజమాన్య హక్కు కల్పన పనులు వేగవంతం చేయండి - విసి సమీక్షలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు**



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయి జిల్లా, ఆగస్టు 19, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఈ నెల 21వ తేదిలోపు ఇంటింటికి ఓటర్ల సర్వేలో భాగంగా ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ కార్యక్రమాన్ని వంద శాతం పూర్తీ చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ విధానంలో స్థానిక కలెక్టరేట్ నుండి రెవెన్యూ అంశాలైన రీ సర్వే, అసైన్డ్ భూములు, వ్యవసాయ శాఖ, జగనన్న పాలవెల్లువ, పశు సంవర్ధక శాఖ, పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ క్రింద ప్రాధాన్యత భవనాల పురోగతి, ఎన్‌ఆర్‌ఇజిఎస్, ఇంటింటి ఓటరల సర్వే తదితర అంశాలపై డిఆర్‌ఓ కొండయ్య, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, ఆర్డిఓలు, సంబంధిత మండలాల ఎంపిడిఓలతో మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండవ విడత భూముల రీ సర్వే పూర్తయి వాటిలో రాళ్ళు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, 57 వేల రాళ్ళు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ప్రస్తుతం 40 వేల రాళ్ళు నాటే కార్యక్రమం వివిధ దశలలో జరుగుతోందన్నారు. జిల్లాలోని భూమిలేని దళిత, బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేదలను గుర్తించి వారికి అసైన్డ్ భూమి యాప్ నందు నమోదు ప్రక్రియ పూర్తీ చేసి ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల ఆమోదంతో అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కుల కల్పన కార్యక్రమానికి సంబంధించిన పనులు వేగవంతం చేయాలన్నారు. ఆగస్టు 30వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ళ నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుడతారని, ఆరోజన జిల్లా స్థాయి కార్యక్రమములో భాగంగా గోరంట్ల మండలంలోని మల్లాపల్లి నందు వైఎస్ఆర్ జగనన్న కాలనీ కార్యక్రమం నిర్వహించడం జరుగతుందన్నారు. ఎన్‌ఆర్‌ఇజిఎస్ పథకంలో పనుల షెల్ఫ్,నరేగా కింద హార్టికల్చర్ లక్ష్యాలను సకాలంలో పూర్తీ చేయాలని సూచించారు. స్వామిత్వపై ప్రత్యేక శ్రద్ధ వహించి పురోగతి చూపాలని, జగనన్న పాలవెల్లువ కార్యక్రమం ద్వాఆర పశువులు సరఫరా చేసి జెపివి క్రింద రిజిస్ట్రేషన్ చేయాలని, ప్రస్తుతం జిల్లాలో 25 వేల రైతులకు పశువులు కొనుగోలు చేశామని, 5 వేల మందికి జెపివి కింద రిజిస్ట్రేషన్ చేశారని, మిగిలిన 16 వేల మంది రైతులకు రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశించారు. చిలమత్తూరు, లేపాక్షి, పరిగి, తలుపుల, తనకల్లు, కదిరి, ఓడిసి, గాండ్లపెంట, నల్లచెరువు, తాడిమర్రి, ఎన్‌పి కుంట, మండలాలు వెనుకబడి ఉన్నాయని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ పురోగతి సాధించాలని ఎంపిడిఓలను హెచ్చరించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సిసిఆర్‌సి కార్డులు 1863 మంది రైతులకు ఉన్నాయని, వాటిలో 1125 కార్డులకు సంబంధిత రైతులకు అందజేయడం జరిగిందన్నారు. రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా రైతులకు కార్డులు పంపిణీ చేయాలని ఆదేశించారు. పంటకు ఈ క్రాప్ నమోదు తప్పనిసరి అని ప్రధాన మంత్రి కిసాన్ యాప్ నందు 7,200 రికార్డులను మ్యాపింగ్ చేయవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, ఎస్‌సిపిఆర్ గోపాల్ రెడ్డి, డిఎంహెచ్‌ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి, డ్వామా పిడి రామాంజినేయులు, ఆర్‌డూబ ౖలెస్ ఎస్ఇ రషీద్‌ఖాన్, సిపిఓ విజయ్‌కుమార్, డిపిఓ విజయ్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, పశుసంవర్ధక శాఖ అధికారి శుభదాస్, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# డిఈఓకు గుండెపోటు

**- కేర్ అండ్ క్యూర్ ఆసుపత్రిలో చికిత్స**

**- జిల్లా కలెక్టర్ పరామర్శ**



డిఈఓ పరామర్శిస్తున్న జిల్లా కలెక్టర్ గౌతమి, జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డిఈఓ సాయిరామ్

**అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరామ్‌కు శనివారం సాయంత్రం గుండెపోటు వచ్చింది. వెంటనే అనంతపురం నగరంలో ఆర్టిసి బస్టాండ్ దగ్గర ఉన్న కేర్ అండ్ క్యూర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ అన్ని పరీక్షలుచేయడం జరిగింది. ఊపిరితిత్తుల్లోకి తిన్న ఆహారం వెళ్లడంతో దెబ్బతిన్నాయి. గుండెలో మెయిన్ వాల్ బ్లాక్ అయిందని డాక్టర్లు నిర్ధారించారు. ఇక్కడే ఆపరేషన్ చేయడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ గౌతమి హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని డీఈఓను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లతో తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. డీఈఓ భార్యను కూడా ఓదార్చడంజరిగింది. జడ్పి చైర్మన్ బోయగిరిజమ్మ, సీఈఓ భాస్కర్‌రెడ్డి, డిఎం అండ్ హెచ్‌ఓ డా.యుగంధర్ కూడా డీఈఓను పరామర్శించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న విద్యాశాఖ అధికారులు, ఉద్యోగులు, టీచర్లు ఆసుపత్రికి తరలివచ్చి వెంటనే డీఈఓ వెంటనే కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.



డీఈఓ భార్యని పరామర్శిస్తున్న కలెక్టర్


**మార్కెట్ యార్డులో అవినీతిపై విచారణ** 4

**లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు**

02ATP27_02ATP27.qxd 19-08-2023 PM 10:45 Page 1



## టిడిపి మంచి నాయకున్ని కోల్పోయింది

### - ఉన్నం హనుమంతరాయ చౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** టీడీపీ మంచి నాయకున్ని కోల్పోయిందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు, ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. గరుడాపురం నారాయణస్వామి మరణ వార్త విన్న ఆయన పై విధంగా స్పందించారు. అందర్నీ కలుపుకుపోయే గుణం పార్టీ కార్యక్రమాలను తూచా తప్పకుండా పాటించే వ్యక్తి, మన రాగేటి నారాయణస్వామి అనారోగ్య కారణంతో స్వర్గస్తులయ్యారు. పార్టీకి ఆయన అందించిన సేవలు మరువనివి, మనకు ఆయన లోటు తీరనిది. రాగేటి నారాయణస్వామి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ, నారాయణస్వామి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ప్రకటించారు.

## మానబంగంకు యత్నించిన వ్యక్తి అరెస్టు


వ్యక్తి అరెస్టు చూపుతున్న పోలీసులు

**శెట్టూరు, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మండలంలోని చౌలూరు గ్రామంలో ఒక వివాహిత తన గొర్రెలదొడ్డి వద్ద ఒంటరిగా ఉండటం చూసి మానభంగ ప్రయత్నం చేసి పరారీలో ఉన్న రామప్ప కొడుకు గొల్ల కృష్ణమూర్తి (29)ని శనివారం ఉదయం 10 గంటలకు శెట్టూరు పోలీస్‌స్టేషన్ సబ్‌ఇన్స్‌పెక్టర్‌కి రాబడిన సమాచారం మేరకు సదరు కృష్ణమూర్తి అయ్యగార్లపల్లి గ్రామ బస్టాండ్ వద్ద అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగింది.

## పులమతి పంచాయతీ 10వవార్డులో టిడిపి అభ్యర్థి గెలుపు


డిక్లరేషన్ ఫారం అందచేస్తున్న దృశ్యం

**లేపాక్షి, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మండలంలోని పులమతి పంచాయతీ 10వవార్డు కు జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అభ్యర్థి నవీన్ 16 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 10వ వార్డు అభ్యర్థి మృతి చెందడంతో శనివారం ఉప ఎన్నికలు జరిగాయి. ఈ ఉప ఎన్నికల్లో వైసిపి బలపరిచిన అభ్యర్థి ఆదిలక్ష్మికి 91 ఓట్లు రాగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్‌కు 127 ఓట్లు వచ్చాయి. 8 ఓట్లు చెల్లనివి వున్నాయి. ఎన్నికల అధికారి ఇఓఆర్‌డి శివన్న వార్డు మెంబర్‌గా గెలుపొందిన నవీన్‌కు డిక్లరేషన్ ఫారం అందచేశారు. కలెక్టర్ అరుణ్‌బాబు సూచనల మేరకు వార్డు ఉప ఎన్నికలకు రూరల్ సిఐ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఎస్ఐ మునీర్‌అహ్మద్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.

## టిడిపి వార్డు సభ్యులు నవీన్‌ను సత్కరించిన టిడిపి శ్రేణులు


నవీన్‌ను సత్కరిస్తున్న టిడిపి నాయకులు

**లేపాక్షి, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మండలంలోని పులమతి 10వవార్డు మెంబర్‌గా గెలుపొందిన నవీన్‌ను తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప, తెలుగు దేశంపార్టీ నాయకులు మారుతిప్రసాద్, అశ్వర్థనారాయణ, తదితరులు శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయంలో వారు విశేష పూజలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పట్ల పులమతి పంచాయతీ ప్రజలు ఆదరణ చూపుతున్నారడానికి ఇది ఒక శుభసమయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరుణదేవుని కరుణ కోసం రామదండు కార్యక్రమం


రామదండు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**లేపాక్షి, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మండలంలోని సి.వెంకటాపురం గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు శనివారం రామదండు కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాలు సకాలంలో కురవని సమయంలో రామదండు కార్యక్రమాన్ని నిర్వహించడం గ్రామీణ ప్రాంతాల్లో ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగానే శ్రావణ శనివారం రోజున వెంకటాపురం గ్రామానికి చెందిన రాయుడు, చంద్ర, నాగరాజు, గంగాధరప్ప, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు వెంకటాపురం గ్రామం నుండి రామభజనతో కార్యక్రమాన్ని నిర్వహించారు. సి.వెంకటాపురం నుండి ఓబులాపురం, నాగానిపల్లి, చోళసముద్రం, బిసలమానేపల్లి గ్రామాల్లో రామజపం కార్యక్రమాన్ని నిర్వహించారు. వరుణదేవుడు కరుణించాలని ఆయా గ్రామాల్లోని రామాలయాల్లో భజన కార్య క్రమాలను నిర్వహించారు. ఈ భజన కార్యక్రమాల్లో పలువురు రామదండు సభ్యులు పాల్గొన్నారు.

## గంజాయి ఆకులు విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్

**ధర్మవరం రూరల్,ఆగస్టు 19,ప్రభాతవార్త:** పట్టణంలో శివానగర్ తిక్కస్వామి గుడి సమీపంలో శనివారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో గంజాయి ఆకులు విక్రయిస్తున్నారని సమాచారం మేరకు పట్టణానికి చెందిన డిఎల్ ఆర్ కాలనీలో గల సాకే శంకర,లింగశెట్టిపాల్యానికి చెందిన ఆర్వీటి సాయిలను దాడి చేసి,అరెస్టు చేయడం జరిగిందని వన్‌టౌన్ సిఐ సుబ్రమణ్యం తెలిపారు.అనంతరం సిఐ విలేకరులతో మాట్లాడుతూ తనతో పాటు తన సిబ్బంది ఈ గంజాయి ఆకుల విక్రయం పై దాడి చేయడం జరిగిందని,దాదాపు గంజాయి ఆకు ఒకటిన్నర కేజి పట్టుకోవడం జరిగిందని వాటి విలువ దాదాపు 15 వేల రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు.వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా గంజాయి అమ్మినా లేదా ఏఇతర అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహబూబ్ బాషా, సిబ్బంది రాజన్న, రాజశేఖర్, ఉమాశంకర్ పాల్గొన్నారు.


గంజాయి ఆకులను పట్టుకున్న దృశ్యం

## శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు



**హిందూపురం టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** శ్రావణమాసం మొదటి శనివారం పురస్కరించుకుని పట్టణంలోని శ్రీపేటా వేంకటరమణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా ప్రాకారోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ప్రత్యేక పూజలు

**ధర్మవరం రూరల్,ఆగస్టు 19,ప్రభాతవార్త:** వట్టణంలోని శ్రీనివాసనగర్‌లో గల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ఏడు శనివారముల వ్రతం జూజలు అర్చకులు రాజేష్ ఆచార్యులు,ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఘనంగ నిర్వహించారు.మహిళలు సామూహికంగ ఈ వ్రతం పాల్గొని వెంకటేశ్వర స్వామి ప్రత్యేక పూజలను నిర్వహించారు.


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఎన్‌జిఓ ఛలో విజయవాడ పోస్టర్లు విడుదల


పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

**బొమ్మనహాళ్, ఆగస్టు 19 ప్రభాత వార్త :** మండల పరిధిలోని ఉద్దేహాళ్ గ్రామంలో ఎన్జీఓ కణేకల్ తాలూకా అధ్యక్షురాలు జైనాబి వారి బృందం ఛలో విజయవాడ పోస్టర్లను విడుదలచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్జీఓ రాష్ట్రమహాసభలు 21,22 తేదీలలో విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు వారు అన్నారు. రాష్ట్ర మహా సభలకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని సైతం ఆహ్వానించామని, వారితోపాటు రాష్ట్ర నలుమూలల నుంచి ఉద్యోగులు భారీగా తరలి వస్తున్నారని వారు అన్నారు. అందుకు కణేకల్లు, బొమ్మనహాళ్ ఉద్యోగులు ఆదివారం సాయంత్రం బళ్లారి నుంచి అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలుకు తరలి వెళ్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు విఆర్ఓలు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణమాసం మొదటి శనివారం స్వామికి ప్రత్యేక పూజలు



**బొమ్మనహాళ్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో వెలిసిన పవిత్రి పుణ్యక్షేత్రమైన దేవరకొండ ఆంజినేయస్వామి ఆలయంలో శనివారం శ్రావణమాసం మొదటి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు అనీల్‌స్వామి తెలిపార. వారు మాట్లాడుతూ.. శ్రావణమాసంలో స్వామివారికి వేద మంత్రాలతో పసుపు, కుంకుమ, అర్చన తమలపాకుల పూజ, సువర్ణ కిరీటం, వెండి కవరం ధరింపజేసి భక్తాదుల దర్శనం కోసం స్వామిని కొలువై ఉంచినట్లు వారు తెలిపారు. స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఎస్ఎల్‌వి స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం శకుంతల దేవి శివరామ్ ప్రసాద్ ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు అన్నదాన కమిటీచైర్మన్ రామాంజినేయులుతెలిపారు. ఆలయానికి విచ్చేసిన భక్తాదులకు ప్రత్యేక దర్శనం, సహజ దర్శనం, క్యూ పద్ధతి ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈఓ నరసింహారెడ్డి తెలిపారు. గ్రామ ఆరు బయట వాహనాలు, బ్యారికేట్లు ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచు పరమేశ్వర తెలిపారు.

## 9వ డిస్ట్రిబ్యూటర్‌కు అడ్డంగా నిర్మించిన గోడను తొలగించిన రైతులు


గోడను తొలగించిన దృశ్యం

**వార్త ప్రభావం**

**బొమ్మనహాళ్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 9వ డిస్ట్రిబ్యూటర్ నుంచి కల్లుహోళ్ల, ద్వారకాపురం, బొల్లనగుడ్డం, తారకాపురం గ్రామాల మీదుగా వెళ్లే తాగునీటి కాలువకు కొంత మంది అడ్డంగా నిర్మించిన రాతి గోడను బొల్లనగుడ్డం సర్పంచు గాదిలింగ, మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి గోపాల్, సిఎం వీరన్నగౌడ్‌లతోపాటు నాలుగు గ్రామాల రైతులు కలిసి శనివారం గోడను తొలగించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసలే చివరి ఆయకట్టు, ఆపై వర్షాలు లేవు క్లిష్టమైన పరిస్థితుల్లో అధికారులు కొంత మంది రైతులకు వత్తాసు పలకడం వల్ల మిగిలిన రైతులు ఆగ్రహించారు. చివరి ఆయకట్టుకు సాగు నీరు అందించండి అనే శీర్షికకు స్పందించిన అధికారులు, శనివారం రైతులతో కలిసి అడ్డంగా నిర్మించిన గోడను తొలగించారు. రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయ మానవహక్కుల పరిరక్షణే ధ్యేయం

**పుట్టపర్తిటౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త**

జాతీయ మానవహక్కుల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాపనపల్లి శివప్ప పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడైనా మానవహక్కులకు భంగం కలిగితే అక్కడికి వెళ్ళి పరిశీలించి అధికారులకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. తమ సంస్థ సిఇఓ తూము రామచంద్ర నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో సాయి గురుపాద ప్రాథమిక పాఠశాలలో 1 నుండి 5వ తరగతి విద్యార్థులందరికీ 220 వాటర్ బాటిళ్ళు, స్వీట్ బాక్సులు అందించడం జరిగిందన్నారు. త్వరలో తమ సంస్థ ఆధ్వర్యంలో మానవ హక్కులు, వాటిని వినియోగించుకునే పద్ధతులపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ రమణ, మాజీజిల్లా అధ్యక్షులు శివశంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులు పంపిణీ చేస్తున్న దృశ్యం

## కార్యకర్తలను పరామర్శించిన కొత్తకోట సోమశేఖర్ రెడ్డి


రాజశేఖర్‌రెడ్డిని పరామర్శిస్తున్న కొత్తకోట సోమశేఖర్ రెడ్డి

**కొత్తచెరువు, ఆగస్టు 19, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కనిశెట్టిపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి కార్యకర్త రాజశేఖర్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ధర్మవరంలోని స్పందన ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి శనివారం ఆసుపత్రికి వెళ్ళి రాజశేఖర్ రెడ్డిని రామర్శించారు. ప్రమాదం జరిగిన వివరాలను అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## గుండెపోటుతో సీనియర్ వైకాపా నాయకుడు మృతి


సత్యనారాయణ రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న దుద్దుకుంట వెంకటరామిరెడ్డి

**కొత్తచెరువు, ఆగస్టు 19, ప్రభాత వార్త :** మండల పరిధిలోని ఎర్రపల్లి గ్రామానికి చెందిన సీనియర్ వైకాపా నాయకుడు రిటైర్డ్ టీచర్ సత్యనారాయణ రెడ్డి శనివారం ఉదయం గుండెపోటుతో మరణించారు. కార్యకర్తల ద్వారా సత్యనారాయణ రెడ్డి మృతిచెందిన విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తండ్రి దుద్దుకుంట వెంకటరామిరెడ్డి ఎర్రపల్లి గ్రామానికి వెళ్ళి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ, ఒక సీనియర్‌నాయకుడిని పార్టీకోల్పోవడం చాలా బాధాకరమని, వారికుటుంబసభ్యులకు తన ప్రగాఢసంతాపం వెలుబుచ్చారు. ఆయన కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించి పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గీతా, రూప్లానాయక్, సింగిల్‌విండో అధ్యక్షులు తిప్పారెడ్డి, కో ఆప్షన్ మెంబర్ బాషా, మాజీ సర్పంచ్‌లు అంజిరెడ్డి, రామచంద్రారెడ్డి, శివారెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ శంకర్ రెడ్డి, వైస్ సర్పంచ్ ఆంజనేయులు, అనిల్, హేమాద్రి, నాగేశ్వర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా కోసం ట్రైసైకిల్ యాత్ర చేపట్టిన దివ్యాంగునికి జనసేన సన్మానం


పూల శివప్రసాద్ జన్మదిన వేడులు నిర్వహించుకుంటున్న జనసేన నాయకులు

**కొత్తచెరువు, ఆగస్టు 19, ప్రభాతవార్త :** రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విశాఖపట్నం రైల్వే జోన్ సాధన కోసం ఇచ్చాపురం నుండి శ్రీసత్య సాయి జిల్లా కేంద్రం పుట్టపర్తికి ట్రైసైకిల్ యాత్ర చేస్తున్న దివ్యాంగుడు ప్రసాద్‌ను జనసేన నాయకులు శనివారం అభినందించారు. అతనికి భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటం బహూకరించి సత్కరించారు. అలాగే జనసేన మండల అధ్యక్షుడు పూల శివప్రసాద్ జన్మదిన వేడుకల సందర్భంగా స్థానిక నెహ్రూ కూడలిలో కేక్‌ను కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక కాలువ గడ్డ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండి మహేష్, జయరాం, ముత్యాల కరుణాకర్, మారుతి, వెంకటేష్ నాయక్, తిరుపతి, ఇంద్ర, మేడాపురం సల్లప్ప, చ ంద్ర, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


ప్రసాద్‌కు భగవాన్‌సత్యసాయి బాబా చిత్రపటం అందిస్తున్న దృశ్యం

## ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి విజయం


డిక్లరేషన్ అందుకొంటున్న ఎల్.ఈశ్వరయ్య

**రొద్దం,ఆగస్టు 19, ప్రభాతవార్త:** పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండల మేజర్ గ్రామ పంచాయతీ 3వ వార్డు నందు జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఈశ్వరప్ప 61 ఓట్ల మెజార్టీతో గెలచిన సందర్భంగా సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జ్ బికె పార్థసారథిని కలసి ధన్యవాదాలు తెలిచేశారు.అనంతరం పార్థసారథి మాట్లాడుతూ మన పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కష్టపడిన నాయులకు కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.అంతేకాకుండా భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ విజయం కోసం ఇదే స్ఫూర్తితో పని చేసి మన నాయకులు నారా చంద్రబాబు నాయుడుని ముఖ్య మంత్రిని చేసి రాష్ట్ర అభివృద్ధికి పునాదులు వేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


గెలుపొందిన ఈశ్వరయ్యను అభినందిస్తున్న బికె పార్థసారథి

## 21న వలసలో చేపల చెరువు వేలం పాట

**అమరాపురం,ఆగస్టు 19,ప్రభాతవార్త:** మండలంలోని వలస గ్రామ పంచాయతీ కార్యలయం నందు 2023-24 ఆర్థిక సంవత్సరంకు గాను ఈ నెల 21వ తేది సోమవారం ఉదయం 10 గంటలకు చేరువులో చేపల పెంపకంనకు వేలం పాటను నిర్వహిస్తున్నట్లు ఈఓఆర్‌డి భాస్కర్ గ్రామ కార్యదర్శి ఈరన్నలు తెలిపారు.కావున అసక్తి గల వేలం పాట దారులు ప్రభుత్వ నిబంధనల మేరకు వేలం పాల్గొన వచ్చునని వారు తెలిపారు.

## విద్యుత్‌షాక్‌తో మహిళా రైతు మృతి


మృతి చెందిన శేషమ్మ

**గుడిబండ, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలో విద్యుత్‌షాక్‌తో శేషమ్మ అనే మహిళ మృతి చెందింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శేషమ్మ అనే మహిళ పనుల నిమిత్తం తన పొలంలోకి వెళ్లగా విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. పోలీసులు మృతదేహాన్ని పంచనామా కోసం మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈమెకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## విజయోత్సవాలకు వెలుతూ తేదేపా కార్యకర్త మృతి


విజయోత్సవానికి వెల్తూ మృతి చెందిన కార్యకర్త కరియన్న

**గుడిబండ, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆచార్యపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కరియన్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆచారిపాళెం గ్రామంలో ఇటీవల వైకాపా వార్డు మెంబర్ చనిపోవడంతో ఈ నెల 19వ తేదిన ఉప ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుదారుడు నరసింహప్ప ఘన విజయం సాధించడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరుపుకోవడానికి మడకశిరకు వెళ్తుండగా గుడిబండ మండలం పరిధిలోని భూతప్ప కనుమ ప్రాంతంలో కరియన్న మరో ఇద్దరు ద్విచక్ర వాహనంలో వెళ్తూ వాహనం అదుపు తప్పడంతో భూతప్ప దేవాలయం దగ్గర ఉన్న బస్సు షెల్టర్‌ను ఢీకొన్నారు. ఈక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త కరియన్న అక్కడికక్కడే మృతిచెందాడు. మరోఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.

## ఖాతాదారులకు మెరుగైన అత్యాధునీకతతో సేవలందించడమే ప్రాధాన్యత...

### - అనంతపురము రీజనల్ మేనేజర్ శ్రీదేవి



కార్యాలయంను ప్రారంభిస్తున్న అనంతపురము రీజనల్ మేనేజర్ శ్రీదేవి తదితరులు, విలేఖరుల సమావేశంలో అనంతపురము రీజనల్ మేనేజర్ శ్రీదేవితో పాటు బ్యాంకు మేనేజర్ భానుతేజ్, ఫీల్డ్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు.

**గుంతకల్లు, ఆగస్టు 19 ప్రభాతవార్త**

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఓ ప్రత్యేకతగా ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే ప్రాధాన్యతగా రుణాలు అందించడంలో మావంతు సహాయకరంగా రుణాలు సకాలంలో చెల్లింపులతో మీవంతు సహకారంతో అభివృద్ధికి నాంధిగా ఉంటుందని అనంతపురము (రీజనల్) ప్రాంతీయ కార్యాలయ అధికారిణి (మేనేజర్) శ్రీదేవి పేర్కొన్నారు. గుంతకల్లు పట్టణంలోని మండిబజార్ బ్రాంచ్‌ను ఆమె సందర్శించారు. ఈక్రమంలో బ్యాంకు కార్యాలయంలో ఖాతాదారులకు బ్యాంకుసేవలలోభాగంగా నూతన విధానాలతో కూడిన పలు సేవా కార్యక్రమంను ప్రారంభిస్తూ ఆమె కేక్‌ను కట్ చేయగా స్థానిక బ్యాంకు అధికారులు, సిబ్బంది ఖాతాదారులతో సంభరాలు జరుపుకున్నారు. తదుపరి కార్యాలయంలో ఖాతాదారులకు అందుతున్న ఆయా సేవలపై ఆరాతీస్తూనే, బ్యాంకు లావాదేవీలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రస్తుత పోటీతత్వంలో ఇతర వాణిజ్య బ్యాంకుల తీరులో తమ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు 100శాతం ప్రభుత్వ రంగ బా ్యంకుగా అత్యధిక లాభాలబాటలో నడుస్తూ ఓ ప్రత్యేకతను సంతరించుకోవడం సంతోషదాయకమన్నారు. ప్రస్తుతం అనంతపురమురీజనల్ పరిధిలో 65శాఖలుగా తమబ్యాంకు కార్యాలయాలున్నాయని, వాటిద్వారా రూ.2,787కోట్లు డిపాజిట్లు సేకరణతోను,రూ.3020కోట్లు రుణాలను అందిస్తూ ఆయా ఖాతాదారులకు తమవంతు సేవలను అందిస్తున్నాయన్నారు. ప్రస్తుత నూతన టెక్నాలజీ ప్రాధాన్యతగా పలు సేవలను ఖాతాదారులకు అందచేయడంలో తమ బ్యాంకు ముందుండటం, గత కొద్ది రోజులుగా నూతనంగా డీజీ ఖాతా, వాట్సప్ బ్యాంకి ంగ్, కాల్ సెంటర్ సేవలను ప్రారంభించామన్నారు. వినియోగదారులు డీజీ ఖాతా సేవల ద్వారా నూతన బ్యాంకు అకౌంటును తమ ఇంటి వద్ద నుండి పొందే అవకాశం ఉందని, వ్యాట్సప్ బ్యాంకింగ్ సేవలను సెల్‌ఫోన్ నెంబర్ 9266921358 ద్వారా లబ్ది పొందవచ్చని, అలాగే ఇతర బ్యాంకింగ్ సేవలను ఎపిజిబి కాల్ సెంటర్ సర్వీస్ 08554-360111 దా ్వరా లబ్ది పొందవచ్చని ఆమె తెలిపారు. ఈక్రమంలో ఖాతాదారులకు రుణ సౌకర్యంలో జాప్యం జరుగకుండా త్వరితగతిన రుణ సౌకర్యం లబ్ది పొందేందుకు గాను ఇటీవల నూతనంగా " సరళ రుణ కేంద్రం " కార్యాలయంను ప్రస్తుతం అనంతపురము, కళ్యాణదుర్గం పట్టణాలలో ఏర్పాటు చేయడం, అందులో గుంతకల్లు శాఖకు సంబందించి సేవల నిమిత్తం కళ్యాణదుర్గం కార్యాలయంకు విలీనం చేయడం జరిగిందన్నారు. తమ ఖాతాదారుల సౌకర్యార్థం అభివృద్ధిలో భాగంగా మరిన్ని బ్రాంచీల ఏర్పాటులో గుంతకల్లు శాఖలో " సరళ రుణ కేంద్రం " కార్యాలయం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తామన్నారు. ఇదిలా ఉండగా గుంతకల్లు మండిబజార్ శాఖలో ప్రస్తుతం దాదాపు 9,500 ఖాతాదారులుకు సేవలందిస్తూ రూ.89కోట్లు డిపాజిట్లుగాను, రూ.25.5 కోట్లు రుణాలు అందిస్తూ లాభాలబాటలో తమ బ్యాంకు సిబ్బంది విధులు ఉండటం అభినందనీయమన్నారు. తమ బ్యాంకు సేవలలో భాగంగా వ్యాపారస్తులకు ఉచితంగా క్యూఆర్ కోడ్‌ను అందచేస్తామని,దానిద్వారా నగదురహిత లావాదేవీలకు ఇతర ప్రైవేట్ సంస్థలు ఇచ్చే క్యూఆర్ కోడ్‌లపై ఆధారపడవలసిన అవసరం లేదన్నారు. ఫిక్సెడ్ డిపాజిట్లుపై అన్ని ఇతర బ్యాంకుల కంటే 8.20శాతం అత్యధికవడ్డీ తమ బ్యాంకు మాత్రమే అందచేస్తున్న విషయంను ప్రజలు గుర్తించాలన్నారు. ఇదిలాఉండగా రీపేమెంట్లవిషయంలో ఖాతాదారులసేవలలోభాగంగాఎక్కడినుండైనా సకాలంలో చెల్లింపులకుగాను భారత్‌బిల్ పేమెంట్స్ (బిపిపిఎస్)ద్వారాచెల్లించే ఓసువర్ణ అవకాశంకల్పించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో గుంతకల్లు బ్యాంకుమేనేజర్ భానుతేజ్, ఫీల్డ్ఆఫీసర్ వెంకటేశ్వరరావు, బ్యాంకుఅడ్వకేట్ భాస్కర్‌గౌడ్‌తో పాటు పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

## మా సమస్యలను పరిష్కరించండి

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త**


రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులకు హేతుబద్దీకరణ వలన, ఎంఈఓ-2 ప్రమోషన్స్ వల్ల గత రెండు నెలలుగా జీతాలు ఇవ్వని సమస్యను రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ కదిరికి విచ్చేసిన సందర్భంగా ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు శ్రీధర్‌రెడ్డి ఉపాధ్యాయుల సమస్యలపై ప్రాతినిధ్యం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్‌మెంట్ జులై 31 కాకుండా ఆగస్టు 31 తారీఖున కట్ ఆఫ్ డేట్‌ఉండాలని, విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ తక్కువ ఉన్నటువంటి స్కూల్స్ నుంచి మాత్రమే వర్క్ అడ్జస్ట్‌మెంట్ చేయాలని, విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న పాఠశాలలో సర్ప్లస్ ఉపాధ్యాయులు అలాగే ఉండాలని ప్రాతినిధ్యం చేయడం జరిగింది. అలాగే ఉపాధ్యాయుల, పాఠశాల గ్రాంట్ విద్యాశాఖ అకాడమిక్ క్యాలెండర్ ప్రారంభంలోనే ఇవ్వాలని ప్రాతినిధ్యం చేయడం జరిగింది. అలాగే ఉపాధ్యాయుల, పాఠశాల గ్రాంట్ విద్యాశాఖ అకాడమిక్ క్యాలెండర్ ప్రారంభంలోనే ఇవ్వాలని ప్రాతినిధ్యం చేయడం జరిగంది. దీనికి ప్రిన్సిప్ సెక్రెటరీ స్పందిస్తూ త్వరలో ఉపాధ్యాయుల జీతాల సమస్యలు తీరుతాయని చెప్పడం జరిగంది. మిగతా సమస్యలపైన కూడా సానుకూలంగా ప్రిన్సిపాల్ సెక్రెటరీ స్పందించారని తెలపడం జరిగింది.

## వేరుశనగ పంటను పరిశీలించిన నాయకులు

**- కరువు జిల్లాగా ప్రకటించాలి - ఏపి రైతు సంఘం డిమాండ్**


ఎండిపోతున్న వేరుశనగ పొలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**రాప్తాడు, ఆగస్టు 19 ప్రభాతవార్త**

మండల పరిధిలోనే రామేనేపల్లి గ్రామంలో రైతు కాటమయ్య పాగుచేసిన మూడు ఎకరాలు ఎండిపోతున్న వేరుశనగ పొలాన్ని పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఖరీఫ్‌లో వర్షాలు రాక పంటలు సాగు చేయక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఈ సంవత్సరం తీవ్రమైన వర్షపాతం లోటు ఏర్పడినది. అత్యధికంగా సాగు భూమి బీడుగా మారింది. వేరుశనగ 2.31లక్షలు హెక్టార్లలో సాగు కావాల్సిన ఉంటే ఒక లక్ష 16వేల హెక్టార్లు మాత్రమే సాగైనది సాగు చేసి పంట కూడా జులై ఆగస్టు నెలలో వర్షాలు రాక పంటలు ఎండిపోతున్నాయి. వేరుశనగ ఊడలు దిగే సమయంలో వర్షం రాకపోవడంతో వేరుశనగ పంట పూర్తిగా దెబ్బతింటున్నది కావున ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ప్రధానంగా పెసర ఉలవ సజ్జ ఆముదం జొన్న అనుములు కొర్రలు ఉచితంగా ఇవ్వాలి జిల్లాలో వర్షాలు లేక పంటలు సాగు చేయకుండా దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతాంగానికి ఎకరాకు పదివేల సాగు చేసి ఎండిపోతున్న వేరుశనగ ఇతర పంటలకు ఎకరాకి 20వేలు పరిహారం ప్రకటించి ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా మండల కార్యదర్శి ఎం.పోతులయ్య రైతులు లింగన్న నారాయణ కొండారెడ్డి మేకల లింగన్న వెంకటరాముడు బాషా పాల్గొన్నారు.

## జిల్లా పంట స్థితులపై వ్యవసాయ అధికారులతో సమావేశం


సమావేశంలో నిర్వహిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ

**అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త**

స్థానిక జిల్లా వ్యవసాయ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ అధ్యక్షతన వ్యవసాయశాఖ అధికారులు, వ్యవసాయశాస్త్రవేత్తలతో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తక్కువ వర్షపాతం నమోదవ్వడం వల్ల పంటల ప్రస్తుత స్థితిగతుల గురించి మండలాల వారిగా చర్చించారు. అదేవిధంగా జిల్లాలో ప్రధాన పంట అయిన వేరుశనగ 52 శాతం మాత్రమే సాగు అవడం జరిగిందని, వేరుశనగ స్థానంలో కొన్ని ప్రాంతాల్లో కంది, ఆముదం, మొక్కజొన్న పంటలు సాగు సాధారణ విస్తీర్ణం కన్నా ఎక్కువగా సాగు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రస్తుతం సాగు చేసిన వివిధ పంటల్లో యాజమాన్య పద్దతుల గురించి చర్చించడం జరిగింది. అలాగే వేరుశనగ పంట ప్రస్తుతం ఊడలు దిగే దశలో వున్నందువల్ల, ప్రస్తుతం వర్షపాతం లేకపోవడం వల్ల బెట్ట పరిస్థితుల నివారణ కొరకు పొటాషియం నైట్రేట్ ఐదు గ్రాములు లీటర్ నీటిలో లేదా 19:19:19 ఐదు గ్రాములు లీటర్ నీటిలో లేదా యూరియా ఒక శాతం లీటర్ నీటికి కలిపి పది రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయడం వల్ల బెట్ట పరిస్థితులను నివారించవచ్చన్నారు. అలాగే జిల్లాలో కంది పంట విస్తీర్ణం పెరగడం నేపథ్యంలో కంది పంటలో వచ్చే చీడపీడల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. కంది పంటలో ప్రస్తుతం ప్రధానంగా నల్లిని గుర్తించడం జరిగిందని, ఇది వెర్రిచెగులకు ప్రధాన కారకంగా వ్యవహరిస్తుందని కావునా దీనిని ముందుగానే నివారించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని నివారణ కొరకు గంధము పొడి మూడుగ్రాములు లీటర్ నీటికి లేదా డైకోఫాల్ 4 ఎంఎల్ లీటర్ నీటికి లేదా ఫ్రైడ్ అనే మందును విత్తిన 30 నుండి 35 రోజులకు ఒకసారి పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా విత్తిన 60-65 రోజులకు ఫెనజాక్విన్ 2.5 ఎంఎల్ లీటర్ నీటికి లేదా ఫెన్ పెరాక్సీమాట్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణ చర్యలు మరియు పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణ చర్యలు గురించి వివరించారు. అలాగే జిల్లాలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా జిల్లా రైతులను ఆదుకోవడానికి సలహాలు, సూచనలు ఇవ్వడం కొరకు వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల బృందం జిల్లా అంతట విస్తృతంగా పర్యటించి రైతులను ఆదుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రేకులకుంట ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.సహదేవరెడ్డి, డాక్టర్ రాధిక, డాక్టర్ పద్మలత, ఇతర శాస్త్రవేత్తలు, ఆరు డివిజన్ల సహాయ వ్యవసాయ సంచాలకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి గతంలో ప్రతిపక్షనేతగా ప్రజా సంకల్ప యాత్ర సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం 1998, 2008 డిఎస్సీలలో క్వాలిఫైడ్ అయిన అభ్యర్థులకు మినిమం టైం స్కేల్ (ఎంటిఎస్) ప్రాతిపాదికన ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. ఈ ఉపాధ్యాయులను అవసరం మేరకు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యాసంవత్సరం ప్రారంభం నుండే నియమించారు. వీరికి జూన్, జులై నెల జీతాలు ఇప్పటి వరకు మంజూరు కాకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక సమస్యలతో బాధపడడం తమ దృష్టికి వచ్చిందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్ తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఎంటిఎస్ ఉపాధ్యాయులకు రెండు నెలల జీతాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## మెడిసిన్ విద్యార్థినికి వైసిపి నేత ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం అందిస్తున్న వైసిపి నేత మక్బుల్

**తనకల్లు, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని దళిత వర్గానికి చెందిన శంకర్ కుమార్తె కీర్తికి తిరుపతిలోని శ్రీబాలాజీ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు రావడంతో నిరుపేద వర్గానికి చెందిన వారు కావడంతో కదిరి నియోజకవర్గానికి చెందిన వైసిపి నేత బిఎస్.మక్బుల్ అహ్మద్ మెడిసిన్ రూ. 50వేలు ఆర్థిక సహాయం చేశారు. కీర్తికి తిరుపతిలోని శ్రీ బాలాజీ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు వచ్చింది, ఆగస్టు 19వ తేదిన కళాశాలలో చేరాల్సి ఉండగా ఇందుకోసం రూ. 3లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉంది. అసలే నిరుపేద కుటుంబం కావడంతో అంత డబ్బు చెల్లించే స్థోమత వారికి లేక ఇనాళ్ళు తాను కూడబెట్టిన డబ్బు మొత్తం లెక్కిస్తే 2.5 లక్షలు మాత్రమే ఉంది. కాలేజీలో చేరడానికి ఇంకా రూ. 50వేల రూపాయలు కావాల్సి ఉంది. విషయం తెలుసుకున్న కదిరి నియోజకవర్గానికి చెందిన వైసిపి నాయకులు బిఎస్. మక్బుల్ అహ్మద్ రాత్రి 10గంటల సమయంలో నేరుగా వారి ఇంటికి వెళ్ళి వారికి కావాల్సిన రూ. 50వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడంతో వారి ఆనందానికి అవధులు లేవు. దేవుడిలా వచ్చి తమను ఆర్థికంగా ఆదుకున్న వైసిపి నేత మక్బుల్ అమ్మద్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని ఎంబిబిఎస్ విద్యార్థిని కీర్తితో పాటు ఆమె తండ్రి శంకర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటామని వైసిపి నాయకులు మక్బుల్ అహ్మద్ భరోసా ఇచ్చారు.

## ట్యాంక్‌లతో మంచినీటి సరఫరా


మంచినీరు సరఫరా చేస్తున్న టిడిపి మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్

**తనకల్లు, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గుంజువారిపల్లి, గుంజువారిపల్లి హరిజనవాడ మరియు రెడ్డివారిపల్లి గ్రామాలకు చెందిన మంచినీటి బోరు మరమ్మత్తుకు గురికావడంతో దాదాపు నాలుగు రోజులుగా మంచినీరు లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతుండగా గ్రామస్తుల ద్వారా విసం తెలుసుకున్న రెడ్డివారిపల్లికి చెందిన టిడిపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్ దృష్టికి తీసుకుపోడంతో వెంటనే స్పందించి సొంత నిధులతో ట్యాంక్‌లతో మంచినీటి సరఫరా చేయడం జరిగింది. గ్రామస్తులు నాగేంద్ర ప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ బూత్ కమిటీ సభ్యులు నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఓటర్ వెరిఫికేషన్ సర్వే


ఓటరు సర్వే నిర్వహిస్తున్న బిఎల్ఓ

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 19, ప్రభాతవార్త**

ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని దిగువపల్లి 178వ బూత్‌లో ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం బిఎల్ఓ బాబ్‌జాన్ పారదర్శకంగా చేపట్టారు. మార్పులు, చేర్పులకు సంబంధించి ఆధారాలను సేకరించి ఫామ్ 6,7,8లలో నమదు చేశారు. టిడిపి బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, బూత్ కన్వీనర్ శ్రీనివాసులు, ప్రసాద్, వెంకటనారాయణ, నాగరాజులు ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి విజయం

**నార్పల రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త**


నాగభూషణ్‌కు డిక్లరేషన్ ఫారం అందచేస్తున్న అధికారులు

నార్పల మేజర్ పంచాయతీ లో శనివారం 8వవార్డు ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కొత్తమిద్ది నాగభూషణ్ 45 ఓట్ల మెజార్టీతో వైసిపి అభ్యర్థి తలారి ప్రసాద్‌పై గెలుపొందాడు. 8వవార్డు పరిధిలో మొత్తం 900 ఓట్లు వుండగా 621 ఓట్లు పోలయ్యాయి. వీటిలో టిడిపి అభ్యర్థి కొత్తమిద్ది నాగభూషణ్‌కు 330 ఓట్లు రాగా వైసిపి అభ్యర్థి తలారి ప్రసాద్‌కు 285 ఓట్లు రాగా చెల్లని ఓట్లు 5, నోటాకు ఒక ఓటు వచ్చాయి. 45 ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన కొత్తమిద్ది నాగభూషణ్‌కు అధికారులు డిక్లరేషన్ ఫారం అందచేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎంపిడిఓ దివాకర్, ఇఓఆర్‌డి లక్ష్మీనరసింహ, పర్యవేక్షకురాలు ఉమాదేవి, ఇరుపక్షాల ఏజెంట్లు, అభ్యర్థులు పోలింగ్ నిర్వహణ సిబ్బంది, పాల్గొన్నారు. ఎలాంటి సంఘటనలు, గొడవలు చోటు చేసుకోకుండా సిఐ అన్సార్‌బాష, ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డిలు పోలీసు బందోబస్తు చేపట్టారు.

## ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ఫ్యాప్టో నేతలు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త**

ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు శనివారం సాయంత్రం 5 గంటలకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం గిల్డ్ ఆఫ్ సర్వీస్ స్కూల్ వద్ద ఫ్యాప్టో నేతలు నిరసన వ్యక్తం చేశారు. రెండు నెలలుగా పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని, వర్క్ అడ్జస్‌మెంట్ ఉత్తర్వులను వెంటనే నిలిపివేయాలి, జీవో నెంబర్ 117ను రద్దు చేయాలి తదితర డిమాండ్లను చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ ఎస్.సిరాజుద్దీన్, సెక్రెటరీ జనరల్ లింగమూర్తి, కో-చైర్మన్ గోవిందరాజులు, పురుషోత్తం, డిప్యూటీ సెక్రెటరీ జనరల్స్ రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు సూర్యుడు, లింగమయ్య, కోటేశ్వరరావు, జార్జ్, రవీంద్ర, చంద్రశేఖర్, నాగేంద్ర, నాగరాజు, సతీష్, శ్యామ్ రవి, సర్దార్, రవి, హనుమంతు, కదిరప్ప, శ్రీనివాసులు, నాయకులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హోరాహోరీ పోటీతో పశువుల మల్లేశ్వరి గెలుపు


టీడీపీ గెలుపుతో హర్షం వ్యక్తం చేస్తున్న టీడీపీ మండల నాయకులు

**కూడేరు,ఆగస్టు 19,ప్రభాతవార్త**

స్థానిక మండల కేంద్రం సమీపంలోని కలగళ్ల గ్రామ పంచాయతీ నందు 9వ వార్డు ఎన్నికల ఓటింగ్ శనివారం జరిగింది.మొత్తం 134 ఓట్లు ఉండగా,121 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.టీడీపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి పశువుల మల్లేశ్వరి 8 ఓట్ల మెజార్టీతో గెలుపొందడంతో టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక వైసీపీ ముఖ్య నాయకులు చేస్తున్న వ్యతిరేక పనుల వలనే వైసిపి అభ్యర్థి ఓటమికి కారణమైందని కొంత మంది నాయకులు వాపోతున్నారు. ఈ సందర్భంగా తేదాపా నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఉరవకొండ నియోజకవర్గం నందు మరియు ఈంధ్ర రాష్ట్రంలో టీడీపీ జెండా ఎగరవేసి చంద్రబాబును సీఎం చేసి తీరుతామని ఈ సందర్భంగా నాయకులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

## 31న మున్సిపల్ స్టాండింగ్ కమిటీ ఎన్నిక

**అనంతపురం,ఆగస్టు 19,ప్రభాతవార్త**

అనంతపురం నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎలెక్షన్స్ జి.ఓ.యం. యస్.నెం.49,తేది 29-04-2021 ప్రకారం 5 మందిని ఎన్నుకోవలసి ఉన్నది.కమిషనర్ భాగ్యలక్ష్మి,నగరపాలక సంస్థ కార్యదర్శి సంగం శ్రీనివాసులు ఎలెక్షన్ నోటీసు 19-08-2023న జారి చేయడమైనది.ఎలెక్షన్ ప్రక్రియా ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం నిర్వహిండం జరుగుతుందని తెలియ జేయడమైనది. ఎలెక్షన్ నామినేషన్‌లను ఈ నెల 21వ తేది నుండి 27వ తేది మధ్యహ్నం 3 గంటల వరకు స్వీకరిస్తారు.31వ తేదిన ఎలెక్షన్లు ఉదయం 11 గంటల నుండి మధ్యహ్నం 1 గంట వరకు న్యూ బిల్డింగ్ నగర సాలక సంస్థ కార్యాలయము నందు జరుగును.ఎలెక్షన్ ఫలితాలు 31వ తేది సాయంత్రం 4 గంటలకు వెలువడుతాయి.

## పంటకోత ప్రయోగాలపై సమావేశం


సమావేశానికి హాజరైన వ్యవసాయశాఖ ఉద్యోగులు


మాట్లాడుతున్న జిల్లా అధికారులు

**అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త**

పంటకోత ప్రయోగాలపై ముఖ్య ప్రణాళిక అధికారి ఆధ్వర్యంలో పెన్నార్ భవన్‌లోని సిపిఒ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి పంటకోత ప్రయోగాలపై శనివారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండలం నుండి ఎఎస్ఒలు, మండల వ్యవసాయ అధికారులు, మండల ఉద్యానవన అధికారులు, డివిజన్ నుండి డివిజన్ స్టాటిస్టిక్ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు, సహాయ ఉద్యానవన సంచాలకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన అధికారి రఘునాథ్‌రెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి అశోక్‌హాజరై మాట్లాడుతూ పంటకోత ప్రయోగాలు అనేవి చాలా ముఖ్యమైననవి, ఇందులో సాధారణ పంటకోత ప్రయోగాలు, పంటల బీమా కొరకు చేసేటువంటి పంటకోత ప్రయోగాలు వుంటాయి. పంట దిగుబడి లెక్కించడానికి ఇది చాలా ముఖ్యమైంది. కాబట్టి చాలా పక్కాగా నిర్వహించాలని తెలియచేశారు. ఇక్కడ తెలియచేసిన అంశాలన్నింటిని మండల స్థాయిలో రెవెన్యూ అధికారులు, రైతు భరోసా కేంద్రం సిబ్బందికి వివరించి క్షేత్రస్థాయిలో కూడా వారికి అవగాహన కల్పించాలని తెలియచేశారు. ప్రతి మండలంలో రాబోయే వారంలోపల ఈ పంటకోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలియచేశారు. ఈ సారి ఈ పంట నమోదులో సర్వే నెంబర్‌కు జియో కో ఆర్డినేటర్స్ ఇచ్చి పంట నమోదు చేయమని తెలియచేశారు. అలాగే రైతు భరోసా కేంద్ర సిబ్బంది, రెవెన్యూ వారు పంటను వేసిన ప్రతి సర్వే నెంబర్‌కు వెళ్లి జాయింట్ అజమాషిగా పంట నమోదు చేయాలని తరువాత రైతు యొక్క ఈకెవైసి చేయించాలని వారు పేర్కొన్నారు.

## నాణ్యమైన విద్యను బోధించాలి : ఎంపీపీ సునీత

**బుక్కరాయసముద్రం ఆగష్టు 19 ప్రభాతవార్త**


రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీపీ సునీత

విద్యార్థులకు నాణ్యమైన విద్యను భోదించాలని ఎంపీపీ దాసరి సునీత అన్నారు. శనివారం బుక్కరాయ సముద్రం మండల పరిదిలోని కొట్టాలపల్లి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ తనిఖీలో భాగంగా విద్యార్థులకు వడ్డించే భోజనాలను తనిఖీచేశారు. వాటితోపాటు విద్యార్థుల హాజరుపట్టిక, తదితిర రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు పెద్దపీటవేశారు.నాడు నేడు ద్వారా పాఠశాలల రూపురేకను మార్చి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పాఠశాల రూపురేఖలను మార్చి ఉన్నతమైన విద్యను బోదిస్తున్నరు.విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదవాలన్నారు.

## గ్రామంలో విద్యుత్ సమస్య తలెత్తకుండా చర్యలు

**- చిన్నంపల్లి గ్రామ సర్పంచ్ శివశంకర్**


రోడ్డుకు ఇరువైలా పెరిగిన కంపచెట్లను తొలగిస్తున్న సర్పంచ్ శివశంకర్

**అనంతపురం రూరల్,ఆగస్టు03ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం చిన్నంపల్లి పంచాయితీలోని ప్రజలు ఎవరు విద్యుత్ సమస్యతో ఇబ్బందులు పడకుడదనే ఉద్యేశ్యంతో తగు చర్యలు తీసు కుంటున్నమని సర్పంచ్ శివశంకర్ తెలిపారు. శనివారం చిన్నంపల్లి పంచాయితీలోని సంతోష్‌నగర్ నుంచి సజ్జలకాలువ శివాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లను అదే విధంగా విద్యుత్ వైర్ల కింద కంపచెట్లు పెరిగి విద్యుత్ సరపరాకు అంతరాయం ఏర్పాడి ప్రజలు ఇబ్బందులు పడుతుండంతో విద్యుత్ అధికారుల సహకారంతో అక్కడ పెరిగిన కంపచెట్లను తొలగించి గ్రామంలో విద్యుత్ సమస్య ఎక్కడా లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

## దివ్యాంగురాలికి వీల్ చైర్ అందజేత

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త**


ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

అనంతపురం జిల్లా ఎస్కే యూనివర్సిటీ దగ్గర ఉన్న నేసే లక్ష్మీదేవి అనే వృద్ధ వికలాంగురాలు గత కొన్ని సంవత్సరాలుగా నడవడానికి ఇబ్బంది పడుతున్న ఆమె గురించి ఆమెకు వీల్ చైర్ అవసరం ఉన్నందున సంబంధిత అధికారులతో వికలాంగుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌తో మాట్లాడి వీల్ చైర్‌ను ఆమె ఇంటి దగ్గరికి తీసుకెళ్లి వీల్‌చైర్‌ను విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న అందజేశారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వతంత్ర్య కుమారి జిల్లా అధ్యక్షులు స్వరప్ప పాల్గొన్నారు.

## నేడు శివాలయంలో నాగులచవితి వేడుకలు

**అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త**

శ్రావణమాసం పురస్కరించుకుని నగరంలోని మొదటిరోడ్డులో వున్న శ్రీకాశీ విశ్వేశ్వర కోదండరామాలయంలో ఆదివారం నాగులచవితి, సోమవారం నాగ పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణా ధికారి సాకే రమేష్‌బాబు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతనాగ్ సంగీత కల్చరల్ కమిటీ నిర్వాహకులు నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నాగుల నగరోత్సవం నిర్వహిస్తామని ఈ నగర ఉత్సవంలో చెక్క భజనలు, కోలాటం, డప్పులు, కీలుగుర్రాలు, గొరవయ్యలు, లంబాడి కళాకారులు నగర ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. అనంతపురం నగరానికి చెందిన అడవాల నాగలక్ష్మి అమ్మ పెద్ద సుబ్బరాయుడు అనే దాతలు రెండు లక్షల విలువైన టేకు పల్లకిని ఆలయానికి ఉచితంగా వితరణ చేశారని సదరు పల్లకిని నాగులచవితి, పంచమి సందర్భంగా ప్రారంభిస్తామని వారు కోరారు. అంతే కాకుండా ఆలయంలో నిత్య కైంకర్యాలు, హోమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# మ్రోగింది కళ్యాణ వీణ..!



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న పైలా నరసింహయ్య దంపతులు, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, బోయ గిరిజమ్మ, వై.విశ్వేశ్వరరెడ్డి తదితరులు, శ్రీవారి ఆలయ గోపురంవద్ద నూతన వధూవరులు


నూతన జంటలకు శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి చేతుల మీదుగా కుట్టుమిషన్లు అందిస్తున్న దృశ్యం



**మొదటిపేజీ తరువాయి...** వివాహ ఘట్టం పూర్తి అయింది. అనంతరం ప్రతి జంటకు భోగాపురంలోని అల్ట్రాటెక్ సిమెంటు కంపెనీ సౌజన్యంతో కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. పెళ్లిళ్లకు హాజరైన వధూవరుల కుటుంబీకులు, బంధువులకు స్థానిక టిటిడి కళ్యాణ మండటంలో పెళ్లి భోజనాలు ఏర్పాటు చేశారు. నూతన వధూవరులను ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్సీలు వై.శివరామిరెడ్డి, మంగమ్మ, అనంతపురం అర్బన్, రాప్తాడు, గుంతకల్లు, శింగనమల ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఉర్దూ అకాడమీ చైర్మెన్ నదీమ్ అహమ్మద్, రజక కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మెన్ మీసాల రంగన్న, అనంతపురం నగర మేయర్ వసీం. వైసీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి తదితరులు తరలివచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఉచిత వివాహాల నిర్వాహకులు పైలా నరసింహయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో సామూహిక వివాహాల కార్యక్రమం నిర్వహించామని ఇక్కడ ఒక్కటైన జంటలు అన్యోన్యంగా జీవిస్తూ ఆనందంగా ఉండాలని లక్ష్మీనరసింహస్వామిని ప్రార్థిస్తున్నానన్నారు. ఇతర వక్తలు మాట్లాడుతూ పైలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పైలా నరసింహయ్య బృహత్తరమైన ఎంతో పుణ్యకార్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారని ఆయన సేవా ట్రస్టు ద్వారా చేపట్టే కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, వైసీపీ ముఖ్య నాయకులు వెన్నపూస రవీంద్రరెడ్డి, రమేష్‌రెడ్డి, వి.ఆర్.రామిరెడ్డి, పామిడి వీరాంజినేయులు, ఎగ్గుల శ్రీనివాసులు, పెన్నోబిళేసు, ధనుంజయ యాదవ్, కృష్ణవేణి, శ్రీదేవి, శోభాబాయి ఉరవకొండ నియోజకవర్గానికి చెందిన వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

RECRUITMENT

★ WANTED MARKETING EXECUTIVE, Suhana Building Needs, Guntakal, Contact : 9985842272.
(Ro.No.22392)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

